న్యూ అపొస్తలిక్ చర్చ్
ఇండియా

# కృతజ్ఞతార్పణ 2021

ప్రియమైన సహోదర మరియు సహోదరిల్లారా,

చాలా దేశాలలో, ఋతువులు ఉన్నాయి. వేడి, చలి, వర్షము, పొడి మరియు అన్నింటి కలయికను మనము అనుభవించగలము. ప్రతి ఋతువు సృష్టికి మరియు దాని నుండి మనము పొందగల దిగుబడి లేదా పంటకు తోడ్పడుతుంది. దాని ద్వారా మనము సరఫరాను, పోషణను పొందుచున్నాము మరియు కాపాడబడుతున్నాము. సృష్టికర్త, మన దేవుడు ఎంత అద్భుతాన్ని చేసాడు *(ఆదికాండము 2:3 – కృతజ్ఞతార్పణ డివైన్ సర్వీస్ యొక్క వాక్య భాగము).*

మన జీవితాల్లో కూడా మనము ఋతువులను ఆనుభవిస్తాము; మంచి సమయము మరియు మనము ప్రతికూలతలను ఎదురుకొను కష్టతరమైన సమయము. కోవిడ్ మహమ్మారి కూడా ఖచ్చితముగా అలాంటి సమయమే. ఏదేమైన, ఇది మనను దేవుని దీవెనలను మరచిపోయేలా చేయకూడదు ... దేవుని ప్రేమించు వారికి, అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడిన వారికి, మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని ఎరుగుదుము *(రోమా 8:28).* దేవుడు మనతో నిలిచియుంటాడు!

- తన సృష్టిని నమ్మకముగా చూచుకొను, తండ్రైన దేవునికి స్తుతి మరియు కృతజ్ఞత చెల్లించుదుము;
- తన బలిదానము మరియు పునరుత్థానము ద్వారా, తన రాజ్యమునకు ప్రవేశమును అనుగ్రహించిన కుమారుడైన దేవునికి స్తుతి మరియు కృతజ్ఞత చెల్లించుదుము;
- మనను క్రీస్తులో క్రొత్త సృష్టిగా చేసి, దేవునితో నిత్య సహవాసమునకు శుద్ధీకరించు దేవుడైన పరిశుద్ధాత్మునికి స్తుతి మరియు కృతజ్ఞత చెల్లించుదుము.

దేవుడు మనపై చేసిన గొప్ప కార్యములను ధ్యానించుటకు సమయము కేటాయించడము మనకు మంచిది.

మన కృతజ్ఞతను తెలియజేయడానికి అనేక మార్గాలు ఉన్నాయి. మన వ్యక్తీకరణ కేవలము మాటల్లోనే కాదు మన క్రియలలో కూడా ఉండాలి.

### ఎ. ఆదివారమును ప్రత్యేకపర్చుడి

ఈ మహమ్మారి సమయములో, కొందరు తమ జీవితాల్లో గందరగోళాన్ని సమతుల్యము చేసుకునే ప్రయత్నములో మునిగిపోగా, మరికొంతమందికి కొంత అదనపు సమయము దొరుకుతుంది. ధ్యానము, ప్రార్థన మరియు డివైన్ సర్వీస్ కొరకు సమయాన్ని మనము రూపొందించుకోవడము చాలా ప్రాముఖ్యము. మన పని బాధ్యతలు మరియు వినోదాలపై పరిమితులను నిర్ణయించడము మంచిది. "మంచి భాగాన్ని" ఎంచుకొను *(లూకా 10:38-42)* దిశను మనము తీసుకోవలసియున్నదని, మరియ మార్తల కథ మనకు తెలియజేయుచున్నది. అనగా మన త్రియేక దేవునితో మన సంబంధాన్ని వెతకుట, మన వ్యక్తిగత శుద్ధీకరణను అనుసరించుట, మరియు డివైన్ సర్వీస్‌లలో వాక్యము మరియు పరిశుద్ధ భోజనములో పాలు పంచుకొనుట. ఈ విధముగా మనము మన స్తుతిని తెలియజేస్తాము మరియు ఆదివారమును పవిత్రముగా ఉంచుతాము.

### బి. సృష్టిని గౌరవించుము

మనము సృష్టిని ప్రేమ మరియు జ్ఞానముతో చూచుకొనవలెను. నేడు, ప్రపంచవ్యాప్తముగా పర్యావరణము, వాతావరణ మార్పు మరియు మన సహజ వనరుల దోపిడీని గురించి గొప్ప చర్చ జరుగుచున్నది. సృష్టిని రక్షించడానికి చట్టాలు మరియు వ్యూహాలు అమలు చేయబడ్డాయి. మన పిల్లలు మరియు తరువాతి తరాల భవిష్యత్తును భద్రపరచడములో సహాయపడుటకు మనము మన వంతు కృషి చేయడము చాలా ముఖ్యము. అదే విధముగా, మన పొరుగువారితో పాటు మనము దేవుని స్వరూపములో సృష్టించబడ్డాము. వారి మూలము, సాంప్రదాయము లేదా సామాజిక హోదాతో సంబంధము లేకుండా ప్రజలందరిని ఒకే విధముగా గౌరవించవలెను. యేసు బోధించినట్లుగా: ఇతరులు మనతో ఎలా వ్యవహరించాలను‒కుంటామో, అలాగే అందరితో మనము వ్యవహరిస్తాము, అప్పుడు ఇతరులు కూడా మనతో అలాగే వ్యవహరిస్తారు *(మత్తయి 7:12; లూకా 6:37).* ప్రేమ, సహనము, క్షమాపణ, హింస మరియు అన్యాయాన్ని తిరస్కరించడము అనే సువార్త యొక్క విలువలకు మనము కట్టుబడి ఉన్నాము.

### సి. పని, కానుకలు మరియు త్యాగము

న్యూ అపొస్తలిక్ క్రైస్తవులుగా, ఈ భావన మనకు కొత్తదేమీ కాదు. మొదటి నుండియు మరియు బైబిల్ చరిత్ర అంతటిలోను, పని చేయుట విషయములో చెప్పడియున్నది. సేవించుట అనునది బద్ధత వలన కాదు కానీ మన కృతజ్ఞతా హృదయ వైఖరి యొక్క ఫలితము. మనము సహకరించాలని, సేవ చేయాలని, పనిచేయాలని, అర్పించాలని మరియు మన త్యాగమును తీసుకురావాలని కోరుకుంటున్నాము. ఇది దేవుని కృపను, మన జీవితాలలో ఆయన దీవెనలను మరియు మన త్రియేక దేవుని పట్ల మనకున్న ప్రేమను గుర్తించిన ప్రత్యక్ష ఫలితము.

ముగింపులో, కెనడా జిల్లాలోని అపొస్తలులు మరియు బిషప్‌లతో కలిసి, మీకు, మీ కుటుంబాలకు మరియు సంఘాలకు దీవెనకరమైన కృతజ్ఞతార్పణ మరియు దేవుని గొప్ప దీవెనను ఆశిస్తున్నాము.

మనఃపూర్వకముగ

మార్క్ వోల్

**Thanksgiving**
3 October 2021
Telugu